తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
10 జూన్ 2024
సంపుటి : 02
సంచిక :7
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# మోడీ అనే నేను

- దేశానికి 17వ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణం చేశారు.
- ప్రధానమంత్రిగా మూడోసారి మోడీ ప్రమాణ
- మోడీ సహా 72 మంది ప్రమాణ స్వీకారం
- తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురు
- 30 మందికి క్యాబినెట్ హోదా
- 36 మంది సహాయ మంత్రులు
- స్వతంత్ర హోదాలో మరో ఐదుగురు






**తరంగాలు-న్యూఢిల్లీ** కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం కొలువుదీరింది. దేశానికి 17వ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ప్రమాణం చేశారు. వరుసగా మోడీ ప్రధాని కావడం ఇది మూడోసారి. ఆదివారం సాయంత్రం విద్యుత్ కాంతుల మధ్య రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో -మిగతా 2 లో



## రాజస్థాన్‌లో అర్ధరాత్రి భూకంపం..

**తరంగాలు-జైపూర్:**

రాజస్థాన్‌లో అర్ధరాత్రి భూమి కంపించింది. శనివారం అర్ధరాత్రి 11.47 గంటలకు సికార్, చురు, నాగౌర్ జిల్లాల్లో కొన్ని సెకన్లపాటు భూకంపం -మిగతా 2 లో

# రామోజీకి కన్నీటి వీడ్కోలు



- అధికారలాంఛనాలతో ముగిసిన రామోజీరావు అంత్యక్రియలు
- పాడెమోసిన చంద్రబాబు
- అంతిమయాత్రలో పాల్గొన్న సినీ, రాజకీయ ప్రముఖులు

**తరంగాలు-హైదరాబాద్**

రామోజీ గ్రూపు సంస్థల చైర్మెన్ రామోజీరావు అంత్యక్రియలు ఆదివారం ముగిశాయి. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో పూర్తిచేశారు. గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి మూడు రౌండ్ల కాల్పులు జరిపారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో రామోజీ స్వయంగా నిర్మాణం చేయించుకున్న స్మృతి కట్టడం వద్దే కుటుంబ సభ్యులు అంతిమ సంస్కారాలు పూర్తిచేశారు. రామోజీరావు చితికి ఆయన కుమారుడు, ఈనాడు ఎండీ సీహెచ్ కిరణ్ నిప్పంటించారు. సినీ, రాజకీయ ప్రముఖులు, బంధువులు, సన్నిహితులు, రామోజీ గ్రూపు సంస్థల సిబ్బంది, అభిమానుల 'జోహార్ రామోజీరావు' నినాదాల మధ్య అంత్యక్రియలు ముగిశాయి. ఫిల్మ్‌సిటీలోని నివాసం నుంచి ఉదయం 11 గంటల ప్రాంతంలో ప్రత్యేకంగా -మిగతా 2 లో



## ధాన్యం కొనుగోళ్లలో రికార్డు

- రూ.10,355.18 కోట్ల చెల్లింపులు
- మూడు రోజుల్లోనే రైతుల ఖాతాలకు..

- హైదరాబాద్
ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త రికార్డు నెలకొల్పింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు మూడు రోజుల్లోనే డబ్బులు చెల్లించింది. ఇప్పటివరకు 8,35,109 మంది రైతులకు రూ.10,355.18 కోట్లు చెల్లింపులు చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ముందుగా ప్రారంభించింది. గతంలో ఏప్రిల్‌లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యేవి. ఈసారి దాదాపు రెండు వారాలు ముందుగా మార్చి 25వ తేదీ నుంచే కొనుగోళ్ల ప్రారంభమయ్యాయి. రబీ సీజన్ ధాన్యం -మిగతా 2 లో



## పాలన పరుగులు తీయాలి

- సీఎం, డిప్యూటీ సీఎంల ఆకాంక్ష
- నెలరోజుల వరుస సమీక్షలు
- జోడెద్దులుగా అభివృద్ధి-సంక్షేమం
- అధికారుల బదిలీలకు తొలి ప్రాధాన్యత
- ప్రణాళికలు సిద్ధం చేసిన రేవంత్ సర్కార్

**తరంగాలు-హైదరాబాద్**

నెలరోజులు వరుసగా అన్ని ప్రభుత్వ శాఖలపైనా సమీక్షలు. ఏ జిల్లాకు ఆ జిల్లాలోనే సమీక్షలు. జిల్లా మంత్రుల అధ్యక్షతన అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వరుస సమావేశాల నిర్వహణ. అభివృద్ధి-సంక్షేమం జోడెద్దుల బండిలా పరుగులు తీయాలి. ఈ మేరకు -మిగతా 2 లో



## దళితుల మద్దతు కోల్పోయిన బీజేపీ

- 16 సిట్టింగ్ రిజర్వ్‌డ్ స్థానాల్లో ఓటమి
- ఇండియాకే జై కొట్టిన ఎస్సీలు
- ఆ పార్టీలకు 46 శాతం ఓట్లు
- కాషాయ పార్టీ కొంపముంచిన బీఎస్పీ

**తరంగాలు-న్యూఢిల్లీ :**

దశాబ్ద కాలం తర్వాత లోక్‌సభలో బీజేపీ మెజారిటీ కోల్పోయింది. 240 స్థానాలు గెలుచుకొని సభలో అతి పెద్ద పార్టీగా అవతరించింది. భారీ మెజారిటీతో బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుందంటూ ప్రతిపక్షాలు చేసిన ప్రచారాన్ని ఓటర్లు విశ్వసించారు. -మిగతా 2 లో



## ప్రశాంతంగా గ్రూప్-1పరీక్షలు

- దరఖాస్తు చేసుకున్న వారు 4.03 లక్షల మంది
- హాజరైన అభ్యర్థులు 3.02 లక్షలు
- త్వరలో కమిషన్ వెబ్‌సైట్లో ప్రిలిమ్స్ కీ
- షెడ్యూల్ ప్రకారమే అక్టోబర్ 21న మెయిన్స్
- వివరాలు వెల్లడించిన టీజీపీఎస్సీ
- నిమిషం ఆలస్యం నిబంధన నిక్కచ్చిగా అమలు
- పలు చోట్ల నిరాశతో వెనుదిరిగిన అభ్యర్థులు

2 లో

# రాజస్థాన్‌లో అర్ధరాత్రి భూకంపం..

(మొదటి తరువాయి)

వచ్చింది. దీని తీవ్రత రిక్టర్‌స్కేలుపై 4.2గా నమోదయింది. సికార్ జిల్లాలోని హర్ష పర్వత వద్ద భూకంప కేంద్రం ఉన్నదని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూ అంతర్భాగంలో 5 కిలోమీటర్ల లోతులు కదలికలు సంభవించాయని వెల్లడిం చింది. అర్ధరాత్రి వేళ భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన ప్రజలు ఇండ్ల నుంచి బయటకు పరుగుతు తీశారు. కాగా, భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగలేదు.

# రామోజీకి కన్నీటి వీడుకోలు

(మొదటి తరువాయి)

అలంకరించిన వాహనంలో పోలీస్ బ్యాండ్ నడుమ రామోజీ అంతిమయాత్ర ప్రారంభమయింది. అక్కడ నుంచి రామోజీ గ్రూప్ సంస్థల కార్యాలయాల మీదుగా స్మారకకట్టడానికి చేరుకుంది. అభిమానుల నినాదాలతో ఫిల్మ్‌సిటీ మార్మోగింది. అంతిమయాత్ర స్మృతి కట్టడం వద్దకు చేరుకున్న తర్వాత ఆయన భౌతికకాయాన్ని కుటుంట సభ్యులు వాహనం నుంచి కిందకు దింపారు. కుటుంబ సంప్రదాయ క్రతువులు నిర్వహించిన అనంతరం చంద్రబాబు నాయుడు, లోకేశ్, తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, పలువురు సినీ ప్రముఖులు రామోజీకి కడసారిగా నివాళులర్పించారు. చంద్రబాబు నాయుడు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అంత్యక్రియల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఎంపీలు కిషన్‌రెడ్డి, బండి సంజరు, కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి, ప్రముఖ వైద్యులు గురవారెడ్డి, శాంతా బయోటెక్ వరప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు పోచారం శ్రీనివాసరెడ్డి, మండవ వెంకటేశ్వరరావు, మోత్కుపల్లి నర్సింహులు, నామా నాగేశ్వరరావు సినీ, రాజకీయప్రముఖులనేకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో రికార్డు

(మొదటి తరువాయి)

కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈసారి 7,178 కేంద్రాలను తెరిచింది. వీటిలో 6,345 కేంద్రాల్లో కొనుగోళ్లు జరిగాయి. ఈ నెల 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా 47.07 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. చాలాచోట్ల ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయిందనీ, మరో పది రోజుల పాటు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే అవకాశముందని సివిల్ సప్లయిస్ విభాగం అంచనా వేస్తోంది. ఆలస్యంగా పంటలు వేసిన రైతులకు ఇబ్బంది తలెత్తకుండా.. ఈ నెలాఖరు వరకు అవసరమైన చోట్ల కేంద్రాలు తెరిచి ఉంచాలని అన్ని జిల్లాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది దాదాపు 75.40 లక్షల మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోళ్లు జరుగుతాయని సివిల్ సప్లయిస్ విభాగం మొదట్లో అంచనా వేసింది. కానీ మార్కెట్లో మద్దతు ధర కంటే ఎక్కువ రేటు రావటం, ప్రయివేటు వ్యాపారులు పోటీ పడి మంచి ధరకు కొనుగోలు చేయటంతో కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా తగ్గింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఈసారి సివిల్ సప్లయిస్ విభాగం పక్కాగా ఏర్పాట్లు చేసింది. అందుకే ఈదురు గాలులు, అకాల వర్షాలకు కూడా రైతులు నష్టపోకుండా తగిన జాగ్రత్తలు చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు వెనుకాడలేదు. ధాన్యం సేకరణలో జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, పెద్దపల్లి, సిద్ధిపేట, సిరిసిల్ల, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, నిర్మల్, మంచిర్యాల, జనగామ జిల్లాలు ముందంజలో ఉన్నాయి.

# ప్రశాంతంగా గ్రూప్-1పరీక్షలు

- దరఖాస్తు చేసుకున్న వారు 4.03 లక్షల మంది
- హాజరైన అభ్యర్థులు 3.02 లక్షలు
- త్వరలో కమిషన్ వెబ్‌సైట్లో ప్రిలిమ్స్ కీ
- షెడ్యూల్ ప్రకారమే అక్టోబర్ 21న మెయిన్స్
- వివరాలు వెల్లడించిన టీజీపీఎస్సీ
- నిమిషం ఆలస్యం నిబంధన నిక్కచ్చిగా అమలు
- పలు చోట్ల నిరాశతో వెనుదిరిగిన అభ్యర్థులు

తరంగాలు- హైదరాబాద్

రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 563 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 31 జిల్లాల్లో ఏర్పాటు చేసిన 897 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగింది. మొత్తం 4.03 లక్షల మంది అభ్యర్థులకుగాను 3.02 లక్షల మంది అభ్యర్థులు (74 శాతం) హాజరయ్యారని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) వెల్లడించింది. ఉదయం 10 గంటల వరకే అనుమతిస్తామని ప్రకటించిన నేపథ్యంలో అభ్యర్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఐతే కొన్ని పరీక్షా కేంద్రాల వద్ద కొందరు అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో వారిని అనుమతించలేదు. ఒక్క నిమిషం నిబంధనతో చాలా మంది పరీక్ష రాయలేక పోయారు. ప్రతి కేంద్రానికి ఒక సిట్టింగ్ స్క్వాడ్ బందంతో పాటు 3 నుంచి 5 కేంద్రాలకు ఓ ఫ్లయింగ్ స్క్వాడ్ బందాన్ని ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలను నిర్వహించారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసేయడంతో పాటు 100 మీటర్ల వరకు144 సెక్షన్ అమలు చేశారు. పరీక్షకు సంబంధించిన ప్రిలిమినరీ కీని త్వరలో కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్టు టీజీపీఎస్సీ తెలిపింది. షెడ్యూల్ ప్రకారమే అక్టోబర్ 21న మెయిన్స్ నిర్వహించనున్నట్టు కమిషన్ పేర్కొంది. అక్కడక్కడా అపశ్రుతులు పరీక్ష నిర్వహణ విషయంలో రాష్ట్రంలో అక్కడక్కడా అపశ్రుతులు నెలకొన్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలో పరీక్షా కేంద్రం ముందు అభ్యర్థులు ఆందోళనకు దిగారు. అరగంట టైమున్నా ఐదు నిమిషాలు మాత్రమే ఉందని ఇన్విజిలేటర్ చెప్పడంతో తొందరగా ఆన్సర్ చేశామని వారు ఆరోపించారు. అబిడ్స్ స్టాన్లీ కాలేజ్ పరీక్ష కేంద్రానికి అభ్యర్థులు గంట ముందే తరలివచ్చారు. అధికారులు విధించిన నిబంధనలు పాటించాలని పరీక్షా కేంద్రాల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు

# మోడీ అనే నేను

(మొదటి తరువాయి)

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలుత ప్రధానిగా మోడీతో ప్రమాణం చేయించారు. సాయంత్రం 7:23 గంటలకు మోడీ ప్రధాన మంత్రిగా ప్రమాణం చేశారు. అనంతరం కేంద్ర మంత్రివర్గానికి సంబంధించిన అధికారికారిక పుస్తకంలో సంతకం చేశారు. తర్వాత రాష్ట్రపతి మంత్రివర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మొత్తం 72 మందితో కూడిన మంత్రివర్గం ప్రమాణం చేసింది. ఇందులో 30 మంది క్యాబినేట్ మంత్రులుగా, 36 మంది సహాయ మంత్రులుగా, ఐదుగురు స్వతంత్ర హెూదాలో సహాయ మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. రాజ్యసభ నుంచి ఎనిమిది మంది ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రధాని మోడీ తర్వాత వరుసగా బీజేపీ ముఖ్యనేతలు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ, జేపీ నడ్డా, శివరాజ్ సింగ్ చౌహాన్, నిర్మలా సీతారామన్ తదితరులు ప్రమాణం చేశారు. అలాగే ఎన్డీఎ కూటమిలోని సభ్యులు కూడా కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రధానితో పాటు బీజేపీ నుంచి 61 మంది ప్రమాణం చేశారు. ఇక మిత్రపక్షాలకు 11 మంత్రిపదవులు కేటాయించింది . అత్యధిక స్థానాలు గెలిచి కీలకంగా మారిన టీడీపీ, జేడీయూ, శివసేన (షిండే)కు తాలా రెండు స్థానాలు.. ఆర్‌ఎల్‌డీ, జేడీఎస్, అప్నాదళ్, హిందూస్తాన్ ఆవం మోర్చా, ఆర్పీఐ పార్టీల నుంచి ఒక్కో మంత్రికి స్థానం కల్పించింది. క్యాబినెట్‌లో 27 మంది ఓబీసీలు, 10 మంది ఎస్సీలు, ఐదుగురు ఎస్టీలు, ఐదుగురు మైనారిటీలు ఉన్నారు. క్యాబినెట్‌లో చేరిన 43 మందికి మూడుసార్లు మంత్రులుగా పనిచేసిన అనుభవం, 23 మందికి రాష్ట్రాల్లో మంత్రులుగా పనిచేసిన అనుభవం ఉంది.

**ఏపీ నుంచి ముగ్గురు%**

%ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం మూడు మంత్రి పదవులు దక్కాయి. కూటమిలో కీలకంగా వ్యవహరిస్తోన్న టీడీపీకి ఒక క్యాబినేట్, ఒక సహాయ మంత్రి ఇచ్చారు. ఇందులో భాగంగా వరుసగా మూడోసారి ఎంపీగా గెలిచిన రామ్మోహన్ నాయుడుకు క్యాబినేట్, పెమ్మసాని చంద్రశేఖర్‌కు సహాయ మంత్రిగా అవకాశం కల్పించారు. అలాగే బీజేపీకి చెందిన నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాస వర్మకు కూడా మంత్రి వర్గంలో సహాయ మంత్రిగా స్థానం లభించింది.

తెలంగాణ నుంచి ఇద్దరికి..

తెలంగాణ నుంచి ఇద్దరిని మంత్రి పదవులు వరించాయి. రెండోసారి కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి ప్రమాణం చేశారు. బండి సంజరుకు తొలిసారిగా సహాయ మంత్రిగా మోడీ క్యాబినెట్‌లో చోటు దక్కింది.

**హాజరైన అతిధులు**

ప్రధాని నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పొరుగు దేశాలకు చెందిన అధ్యక్షులతో పాటు, దాదాపు 8 వేల మంది హాజరయ్యారు. శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్ సింఘే, మాల్దీవుల అధ్యక్షులు మొహమ్మద్ ముయిజ్జు, సీషెల్స్ వైస్ ప్రెసిడెంట్ అహ్మద్ అఫీఫ్, బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనా, మారిషస్ ప్రధాన మంత్రి ప్రవింద్ కుమార్ జుగ్నాథ్, నేపాల్ ప్రధాన మంత్రి పుష్ప కమల్ దహల్ ప్రచండ, భూటాన్ ప్రధాన మంత్రి షెరింగ్ టోబ్గే లు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, మిత్రపక్షాల నుంచి చంద్రబాబు, పవన్ కల్యాణ్, నితీష్ కుమార్, ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు. అలాగే సినీ ప్రముఖులు రజినీ కాంత్, అక్షరు కుమార్, షారుఖ్ ఖాన్, వ్యాపార దిగ్గజాలు గౌతం అదానీ, ముకేశ్ అంబానీతో పాటు పలువురు హాజరయ్యారు.

మంత్రివర్గం నుంచి వీరు అవుట్

ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నుంచి ఎన్నికల్లో ఓడిపోయిన స్మృతి ఇరానీతో పాటు, మాజీ కేంద్ర మంత్రులు అనురాగ్ ఠాకూర్, పురుషోత్తమ్ రూపాలా, రాజీవ్ చంద్రశేఖర్, నారాయణ్ రాణే, భారతీ పవార్, రావుసాహెబ్ దాన్వేలకు మంత్రి **పదవులు దక్కలేదు.**

సహాయ మంత్రి పదవిని తిరస్కరించిన ఎన్‌సీపీ

సహాయ మంత్రి పదవిని ఎన్‌సీపీ (అజిత్ పవార్) తిరస్కరించింది. క్యాబినెట్ ర్యాంక్ కావాలని ఎన్సీపీ డిమాండ్ చేస్తోంది. ఎన్‌డీఏ ప్రభుత్వంలో స్వతంత్ర బాధ్యత కలిగిన కేంద్ర సహాయ మంత్రిగా ప్రఫుల్ పటేల్‌కు స్థానం కల్పిస్తామన్న బీజేపీ ప్రతిపాదనను ఎన్‌సీపీ తిరస్కరించింది. బీజేపీ మిత్రపక్షమైన ఎన్‌సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా పనిచేసినందున, స్వతంత్ర బాధ్యత కలిగిన సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించడం తమకు ఇష్టం లేదని స్పష్టం చేసింది. "మేము మా వైఖరిని బీజేపీ నాయకత్వానికి తెలియజేసాం. వారి స్పందన కోసం కొన్ని రోజులు వేచి ఉంటాం" అని ప్రఫుల్ పటేల్ అన్నారు.

# పాలన పరుగులు తీయాలి

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిర్ణయించారు. దానిలో భాగంగా ఆదివారం ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన మధిరలో సమీక్ష సమావేశం కూడా నిర్వహించారు. ఈనెల 12, 13 తేదీల్లో ఖమ్మం జిల్లాలో సమీక్షా సమావేశాలు జరపాలని నిర్ణయించారు. దీనికి కూడా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరవుతారని ఆయన కార్యాలయం ఆదివారం తెలిపింది. ఎలక్షన్ కోడ్ ముగియడంతో రేవంత్ సర్కార్ పాలనపై దృష్టి కేంద్రీకరించింది. రాష్ట్ర స్థాయిలో అన్ని శాఖల పనితీరుపై సీఎం రేవంత్‌రెడ్డి పూర్తిస్థాయి సమీక్షలు చేయనున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. ఏండ్ల తరబడి ఒకే పోస్ట్‌లో పాతుకుపోయిన అధికారుల బదిలీల ప్రక్రియను తొలి దశలో చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ మేరకు వచ్చే వారంలో అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ భారీగా బదిలీలు జరుగుతాయనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో జరుగుతుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక అధికారుల పనితీరుపై ప్రతి నెలా నివేదికలు, సమీక్షలు చేయాలని కూడా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఈనెల 9న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీ కార్యాచరణ ప్రారంభమైంది. ఈనెలాఖరు నాటికి ఈ ప్రక్రియ ముగియనుంది. మరోవైపు ఆరు గ్యారెంటీల అమలుపై ప్రధానంగా దృష్టి పెట్టి, దానికి అవసరమైన ఆర్థికాభివృద్ధిని రాబట్టుకోవాలని భావిస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు గృహ విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లుల మంజూరును అమల్లోకి తెచ్చారు. స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమం- అభివృద్ధి జోడెడ్ల బండి తరహాలో పాలనను ముందుకు తీసుకెళ్లాలని సీఎం, డిప్యూటీ సీఎం భావిస్తున్నారని ఆయా కార్యాలయాలు తెలిపాయి. 12 ,13న ఖమ్మంలో సమీక్ష నీళ్లు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన గత పాలకులు ఖమ్మం జిల్లాలో ఇందిరా, రాజు సాగర్ ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేశారనీ, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని డిప్యూటీ సీఎం కార్యాలయం తెలిపింది. ఈ నేపథ్యంలో ఈనెల 12న సీతారామ సాగునీటి ప్రాజెక్టు, వైరా రిజర్వాయర్‌కు సాగర్ కాల్వ అనుసంధానం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు సాగునీటి సరఫరా అంశాలను సమీక్షించనున్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా వైరా రిజర్వాయర్‌కు సాగునీటిని మళ్లించేందుకు ఎన్నికల కోడ్‌కు ముందే రూ.75 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్టు డిప్యూటీ సీఎం కార్యాలయం తెలిపింది. 13న జరిగే సమీక్షలో సాగునీటి ప్రాజెక్టు పనులు, వాటి ప్రగతిని తెలుసుకుంటారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంయుక్తంగా ఆయా ప్రాజెక్టుల వద్దకు క్షేత్రస్థాయి పర్యటన చేపడతారని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పరిధిలో దుమ్ముగూడెం నుంచి జూలూరుపాడు వరకు జరుగుతున్న పనులు, ఏనుకూరు నుంచి వైరా రిజర్వాయర్‌కు నాగార్జునసాగర్ ఎడమ కాలువను లింక్ చేయడం వంటి పనులను వారు పరిశీలిస్తారు. అలాగే మన ఊరు- మనబడి, వివిధ సంక్షేమ పథకాల అమలును సైతం పరిశీలిస్తారు

# దళితుల మద్దతు కోల్పోయిన బీజేపీ

(మొదటి తరువాయి)

ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారు బీజేపీని పక్కన పెట్టి ఇండియా బ్లాక్‌కు ఓటేశారు. దేశంలో 156 లోక్‌సభ స్థానాల్లో ఎస్సీల ప్రభావం గణనీయంగా ఉంది. వీటిలో ఇండియా బ్లాక్‌కు 93, ఎన్డీఏకు 57, ఇతరులకు 6 స్థానాలు లభించాయి. ఎస్సీల ప్రాబల్యం అధికంగా ఉన్న స్థానాలకు సంబంధించి 2019 ఎన్నికలతో పోలిస్తే ఇండియా బ్లాక్ 53 సీట్లను అదనంగా గెలుచుకోగా ఎన్డీఏ 34 స్థానాలను కోల్పోయింది. ఇతర పార్టీలు కూడా 19 స్థానాలను చేజార్చుకున్నాయి. రాజ్యాంగం ప్రమాదంలో పడిందంటూ ప్రతిపక్షాలు చేసిన ప్రచారం ఎస్సీ ఓటర్లపై బాగా ప్రభావం చూపింది. రాజ్యాంగాన్ని మారిస్తే తమ మనుగడే ప్రమాదంలో పడుతుందని వారు భావించారు. ముఖ్యంగా తమ ఉపాధి వనరులు దెబ్బ తింటాయని ఎస్సీలు ఆందోళన చెందారు. తాము గతంలో బీజేపీకే ఓటు వేశామని, అయితే ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి తమకు నష్టం కలిగిస్తుందని, అందుకే ఈసారి సమాజ్‌వాదీ పార్టీకి ఓటేశామని ఉత్తరప్రదేశ్‌కు చెందిన కొందరు బాహాటంగానే చెప్పారు.

**ఎవరికి ఎన్ని ?**

ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ గతంతో పోలిస్తే సగం స్థానాలను కోల్పోయింది. 2019 ఎన్నికల్లో కంటే ఆ పార్టీకి ఏకంగా 9 శాతం ఓట్లు తగ్గాయి. దళితులు, వెనుకబడిన తరగతుల వారు బీజేపీని వ్యతిరేకించారు. ముఖ్యంగా దళితులంతా ప్రతిపక్ష కూటమికే జై కొట్టారు. దేశ జనాభాలో ఎస్సీలు 17 శాతంగా ఉన్నారు. వీరిలో అత్యధికుల మద్దతును ఎన్డీఏ కోల్పోయిందని ఇండియా టుడే-యాక్సిస్ మై ఇండియా సర్వే స్పష్టం చేసింది. ఆ మద్దతు ఈసారి ప్రతిపక్షాలకు లభించింది. ఎస్సీల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ 6 శాతం ఓట్లను కోల్పోగా కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బ్లాక్ రెండంకెల ఓటు షేర్‌ను పొందింది. 2019 ఎన్నికల్లో ఎన్డీఏకు 41 శాతం ఓట్లు రాగా ఇప్పుడు 35 శాతం మాత్రమే వచ్చాయి. అదే సమయంలో ప్రతిపక్ష కూటమి ఓట్లు 46 శాతానికి పెరిగాయి. 2019 ఎన్నికలతో పోలిస్తే ఇది 18 శాతం ఎక్కువ. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా బ్లాక్ సాధించిన ఓట్ల మధ్య 11 శాతం వ్యత్యాసం ఉంది. ఇతర పార్టీలకు లభించిన ఓట్లు 31 శాతం నుంచి 19 శాతానికి తగ్గిపోయాయి.

**ఏ గట్టునా లేని వారికీ నిరాశే**

ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే అటు ఎన్డీఏలోనూ, ఇటు ఇండియా బ్లాక్‌లోనూ లేని పార్టీలు ఎస్సీల మద్దతు కోల్పోయాయి. ఎస్సీలలో ఎన్డీఏ యేతర, ఇండియా బ్లాక్ యేతర పార్టీల ఓటింగ్ 12 శాతం పడిపోయింది. 2019 ఎన్నికల్లో ఎన్డీఏ, ఇతరులతో పోలిస్తే ప్రస్తుత ఇండియా బ్లాక్‌లోని పార్టీలకు ఎస్సీల్లో పెద్దగా ఆదరణ లభించలేదు. కానీ ఈ ఎన్నికల్లో సీన్ రివర్స్ అయింది. ఎస్సీల్లో దాదాపు సగం (46 శాతం) ఓట్లు ఇండియా బ్లాక్‌కు పడ్డాయి.

**రిజర్వ్‌డ్ స్థానాల్లో**

%లోక్‌సభలో 84 ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయి. 2014లో వీటిలో కాంగ్రెస్‌కు 7, బీజేపీకి 40, ఇతరులకు 37 స్థానాలు వచ్చాయి. 2019లో కాంగ్రెస్‌కు 6, బీజేపీకి 46, ఇతరులకు 32 సీట్లు లభించాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 20, బీజేపీకి 30, ఇతరులకు 34 స్థానాలు దక్కాయి. ఓట్ల శాతం విషయానికి వస్తే 2014లో కాంగ్రెస్‌కు 17.6 శాతం, బీజేపీకి 27.6 శాతం, ఇతరులకు 54.8 శాతం ఓట్లు వచ్చాయి. 2019లో కాంగ్రెస్‌కు 16.7 శాతం, బీజేపీకి 35.3 శాతం, ఇతరులకు 47.9 శాతం ఓట్లు పడ్డాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 21.1 శాతం, బీజేపీకి 35.2 శాతం, ఇతరులకు 43.7 శాతం ఓట్లు లభించాయి. 2019లో కాంగ్రెస్‌కు వచ్చిన ఓట్ల కంటే బీజేపీకి రెట్టింపు ఓట్లు వచ్చాయి. ప్రస్తుత ఎన్నికలకు వచ్చేసరికి కాంగ్రెస్ ఓట్లు 21 శాతానికి పెరిగాయి. ఓట్లు సుమారు ఐదు శాతం పెరగ్గా సీట్లు మాత్రం మూడు రెట్లకు పైగా పెరిగాయి. అదే సమయంలో బీజేపీ భారీగా%ౌ% 16 స్థానాలు నష్టపోయింది. ఈ ఎన్నికల్లో బీజేపీ కోల్పోయిన మొత్తం స్థానాల్లో ఇది

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే మా లక్ష్యం

**–టాస్క్ ఫోర్స్ అడిషనల్ డీసీపీ లాఆర్డర్ ప్రసాద్**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు సమిష్టిగా పనిచేయాలని అడిషనల్ డీసీపీ లాఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు శనివారం వ్యవసాయ అధికారులు, పోలీస్ అధికారులందరితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు మాట్లాడారు.నకిలీ విత్తనాలు, నాణ్యత లేని విత్తనాలు కొనుగోలు చేస్తే ఆర్థికంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయ్యే ప్రమాదం వుంటుంది కాబట్టి నకిలీ విత్తనాల విషయంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.వ్యవసాయ అధికారులు విత్తనాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేలా అన్ని చర్యల తీసుకుంటున్నారని, కృత్రిమ కొరత సృష్టించి ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకొవాలని సూచించారు జిల్లాలో ఎక్కడ కూడా విత్తనాల కొరత లేదనే విషయాన్ని రైతులకు భరోసా



కల్పిస్తూ..రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికే అక్రమ రవాణా నియంత్రణకు జిల్లాలో ఏడు చెక్ పోస్ట్ ల ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశామని తెలిపారు.డీలర్లు, ఫెర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, నిషేధిత పురుగు మందులు విక్రయించి, రైతులకు నష్టం కలిగేలా వ్యవహరించకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు.రైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటిస్తూ ..కొనుగోలు రశీదు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ లో టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుండాలని పెర్కొన్నారు. అలాగే తనిఖీల సమయంలో వీడియోగ్రాఫీ చేయడం ద్వారా ఎవిడెన్స్ / అధారంగా వుంటుందని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఏడిఏలు శ్రీనివాస్ ,నరసింహారావు, విజయచందర్, కరుణశ్రీ ,శ్రీనివాస్ రెడ్డి, ఏవో కిషోర్, సిఐ స్వామి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను కలిసిన టౌన్ ప్రెసిడెంట్ మైస సురేష్



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ కలిశారు.ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపొందిన సందర్భంగా ఆదివారం హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ను కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్,చీటూరి రాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలకేంద్రంలోతెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు,రాష్ట్రవ్యాప్తంగా నేడు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఎన్నికల కోడ్ ముగిసినందున ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 250 గజాల ఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు ఇచ్చి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సంగిశెట్టి క్రిస్టఫర్,మాట్లాడుతూ,ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగోని,శ్రీనివాస గౌడ్,చాంద్ పాష,శీలం స్వామి,గంధమల్ల, మల్లమ్మ,బాలయ్య.నోముల శంకర్, సురుపంగాగణేష్, ఎక్కలదేవి,శీను, మంటిరమేష్, కదిరేణి స్వామి, ఐటిపాముల పుష్ప, మంటి ,లింగం ,మంటిశంకర్ ,మునుకుంట్లఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలి

**– బీసీ జేఏసీ**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్ మహిళ జనరల్ అయినందున బీసీ మహిళకు మార్కెట్ చైర్మన్ పదవి కేటాయించాలని మిర్యాలగూడ బీసీ జేఏసీ డిమాండ్ చేసింది. ఆదివారం స్థానిక బీసీ భవన్ వద్ద బీసీ జెఎసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి జెఎసి కన్వీనర్ మారం శ్రీనివాస్, అన్న బీమోజి నాగార్జున చారి, పగిడిమర్రి గోవర్ధన్, రాపోలు పరమేష్, రామకృష్ణ రాజు, మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో బీసీ లకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణం బిసి కుల గణన చేపట్టాలని అన్నారు. బీసీ లకు సంబందించి సరైన లెక్కలు లేక బీసీలకు ఆన్యాయం జరుగుతుందని అన్నారు., మిర్యాలగూడ నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ 2007 ఏర్పడ్డ దగ్గర నుండి ఒక బీసీ మాత్రమే మార్కెట్ చైర్మన్ అయ్యాడని అన్నారు. ఇప్పటివరకు



ఎక్కువ శాతం అగ్రకులాల నాయకులు మాత్రమే మార్కెట్ చైర్మన్ లు అయ్యారని అన్నారు. బీసీలు అన్ని రంగాలలో నష్టపోతున్నారు ఈసారి మార్కెట్ చైర్మన్ బీసీలకు ఇవ్వలని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న కానీ బీసీలకు సముచిత న్యాయం జరగడం లేదని అరకొర పోస్టులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాయని అన్నారు..,బీసీలకు అన్ని రంగాలలో సబ్సిడీ లోన్లు అప్లై చేసుకున్న వారికి తక్షణమే లోన్లు సాంక్షన్ చేసే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఈశ్వర చారి, కవిత, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్గాల వెంకన్న యాదవ్, జయరాజు, రాయించు నరసింహా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల సైదులు, టి ఎన్జీవో నాయకులు గంగపుత్ర సైదులు, రాష్ట్ర నాయకులు నాగవల్లి ఉపేందర్, అశోక్, అమృతం రవీందర్, నల్లగంతులను నాగభూషణం, గుడిపాటి కోటయ్య, చేగొండి మురళీధర్, తోట యోగేందర్, వెంకటేశ్వర్లు యాదవ్, గుంజ నాగేందర్, పట్టాభి, నేలపోలు సుబ్బారావు, హరికిషన్, భీమర్జున్,నేరెళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు

# రామోజీరావు మృతి పట్ల సానుభూతిని తెలిపిన మంత్రి తుమ్మల

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో**



ఈనాడు సంస్థల అధిపతి చెరుకూరి రామోజీరావు మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. ఈనాడు పత్రికతో ప్రజా చైతన్యంకు బాటలు వేసిన అక్షర యోధులు రామయ్య రావు రైతాంగం కు ఆధునిక సాగు పద్ధతులు తెలిపేలా అన్నదాత పత్రిక కోట్లాది రైతులకు ప్రగతి బాటలు వేసింది పత్రికా,టీవీ,వ్యాపార రంగాల్లో తనదైన ముద్ర వేసిన రామోజీరావు తెలుగువారి కీర్తి పెంచిన ఘనుడు అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరావు అన్నారు. అనంతరం వారి కుటుంబీకులను ఓదార్చారు.

# తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో ఆదివారం రోజు నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలిచినా సందర్భంగా వారికి శుభాకాంక్షలు. ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్క పట్టభద్రులకి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన పల్లెర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక పట్టభద్రులచే ఎన్నుకోబడిన ప్రజా నాయకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. విద్యార్థుల ఉద్యోగస్తుల సమస్యల మీద మీ గళాన్ని వినిపిస్తారని ఆశిస్తున్నాం అని అన్నారు.

# ప్రాచీన కళలకు ఎప్పటికీ ఆదరణ ఉంటుంది

**– గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అందుకున్న చిన్నారులకు మంత్రి పొంగులేటి అభినందన**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ప్రాచీన కళలకు ఎప్పటికీ ఆదరణ ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నటరాజ నృత్య కళానికేతన్ 48 వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రాష్ట్రాల్లో తమ నృత్య ప్రదర్శనలు చేసిన సందర్భంగా పలువురు చిన్నారులకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. ఈ సందర్భంగా వారిని మంత్రి పొంగులేటి ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. మంత్రి మాట్లాడుతూ ... పాశ్చాత్య దేశాల్లో కూడా ప్రాచీన కళలకు ఆదరణ



లభిస్తోంది అని తెలిపారు. ఇతర దేశాల్లోనే కాకుండా భారతదేశంలో కూడా కూచిపూడి,భరత నాట్యం, కథక్ తదితర కళలలో మంచి ప్రాచుర్యం పొంది జాతీయ, అంతర్ జాతీయ, రాష్ట్ర స్థాయి లో కూడా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటున్నారని చెప్పారు. నటరాజ నృత్య కళానికేతన్ వ్యవస్థాపకులు, మాస్టార్ ఎస్. మాధవరావు 48 సంవత్సరాలుగా వేలాది మంది పిల్లలకు శిక్షణ ఇవ్వడం ఎంతో అభినందనీయం అని కొనియాడారు. ఇదే ఒరవడిని కొనసాగించాలని మాధవరావుకు సూచించారు. . పోటీ ప్రపంచంలో అత్యంత కీలకంగా ఉన్న భరత నాట్యం, కథక్ తదితర అంశాలపై నేటితరం చిన్నారులు తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నటరాజ నృత్య కళానికేతన్ వ్యవస్థాపకులు ఎస్ మాధవరావు, సీనియర్ జర్నలిస్టు మాధవరావు యెగినాటి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నిరుద్యోగ జేఏసీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా డాక్టర్ మేడారపు సుధాకర్

**తరంగాలు / పాలకుర్తి**



తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ మేడారపు సుధాకర్ ను నియమిస్తూ తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ కోటూరి మానవతారాయ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ 2016 విద్యార్థి నిరుద్యోగ జేఏసీ పాదయాత్రలో కీలక భూమిక పోషించి, విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై ఉద్యమిస్తూ, వాటి పరిష్కారం కోసం అనునిత్యం కృషి



చేస్తున్న డాక్టర్ మేడారపు సుధాకర్ ను తెలంగాణ రాష్ట్ర కన్వినర్ గా నియమిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వినర్ గా నియమకమైన డాక్టర్ మేడారపు సుధాకర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నియమకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ కోటూరి మానవతారాయ్ కి, రాష్ట్ర నాయకులు పట్ట నాగరాజు, తాళ్ళపల్లి నరేష్, దుర్గం వినోద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**-104 మంది లబ్ధిదారులకు చెక్కులుఅందజేసిన..**
**-ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య..**

తరంగాలు ప్రతినిధి/ ఆలేరు నియోజకవర్గం
రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడ బిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలని సంకల్పంతో కళ్యాణ లక్ష్మి పథకాలను ప్రవేశపెట్టారని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న తెలిపారు. యాదగిరిగుట్టలోని ఆయన నివాసంలో ఆదివారం రోజు 104 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. తుర్కపల్లి మండలంలోని 45 మందికి, బొమ్మలరామారం మండలంలోని 50 మందికి, మోటాకొండూర్ మండలంలోని 9 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుస్తాపూర్ ఎంపిటిసి ధనావత్ మోహన్ బాబు నాయక్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు,ఏ ఎస్ ఓ, నరసింహ, జూనియర్ అసిస్టెంట్ స్వరూప,మధు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రియేటివ్ కరాటే డో సంస్థ ఆధ్వర్యంలో బెల్ట్ అవార్డు ప్రధానోత్సవం.

**-వ్యవస్థాపకుడు మాడ సంపత్.**

తరంగాలు /పరకాల:
గత 33 సంవత్సరాల నుండి ఉచిత కరాటే శిక్షణ ఇస్తున్న సంస్థ క్రియేటివ్ కరాటే డో ఆధ్వర్యంలో ఈ సంవత్సరం మే 1 నుండి జూన్ 9 వరకు నిర్వహించిన వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరంలో భాగంగా సీనియర్ కరాటే మాస్టర్, క్రియేటివ్ కరాటే డో వ్యవస్థాపకుడు మాడ సంపత్ మాస్టర్ పర్యవేక్షణలో గత నెల రోజులుగా పిల్లలకి సెల్ఫ్ డిఫెన్స్ ఫిట్నెస్ సింగిల్ డబూల్ నాన్ చాక్ కర్ర సాము వంటి విద్యలను సమ్మర్ క్యాంపు ద్వారా ఉచితంగా నేర్పించడం జరిగిందని తెలుపుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ మనిషి యొక్క ఆరోగ్యానికి ఆత్మరక్షణకు శరీర దారుడ్యానికి మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడే విద్య కరాటే. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సంఘటనల దృష్ట్యా ప్రత్యేకంగా ఆడపిల్లలకు తప్పనిసరిగా నేర్పించాల్సిన విద్య కరాటే.




అలాంటి కరాటే విద్యను పరకాలలో గత నెల రోజులుగా పిల్లలకు కరాటే శిక్షణలో భాగంగా సెల్ఫ్ డిఫెన్స్ ఫిట్నెస్ విద్యలలో బెల్ట్ టెస్ట్ నిర్వహించి ఉత్తమ ప్రతిభ ను కనబరిచి సెలెక్ట్ అయిన వారికి బెల్ట్ అవార్డుతో పాటు సర్టిఫికెట్ ను అందజేయడం జరిగింది. వేసవి శిక్షణ శిబిరం ముగిసినప్పటికీ ఆసక్తి ఉన్న పిల్లలకి ఎలాంటి ఫీజు రుసుము లేకుండా వారానికి మూడు రోజుల శిక్షణ క్రియేటివ్ కరాటే డోర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలుపుతూ ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ సీనియర్ బ్లాక్ బెల్ట్ మాస్టర్స్ పాపయ్య, స్వామి, రాజు, బెల్ట్ అవార్డు అందుకున్న వారి తల్లిదండ్రులు పాల్గొన్నట్లు తెలిపారు.

## జర్నలిస్ట్ ల రైల్వే పాస్ ల కోసం కేంద్రానికి నివేదిస్తాం

**-ఎన్ యు జె(ఐ)కార్యదర్శి వి.రాజేందర్ నాథ్**

తరంగాలు/హైదరాబాద్
దేశంలో జర్నలిస్ట్ రైల్వే పాస్ లు కోసం కేంద్రానికి నివేదిస్తాంమని ఎన్ యు జె(ఐ)కార్యదర్శి వి.రాజేందర్ నాథ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని ముస్కాన్ ఫంక్షన్ హాల్ లో టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్(ఇండియా) కార్యదర్శి మాట్లాడుతూ..గత 3ఏళ్ల కాలంగా జర్నలిస్ట్ రైల్వే పాస్ లు కేంద్ర ప్రభుత్వం రద్దు చేసారని, మళ్ళీ ఈ పాస్ ల పునరుద్ధరణకు ప్రయత్నిస్తా మన్నారు. రాష్ట్రంలో టీజేఏ సభ్యులు సభ్యత్వ రుసుము 100రూపాయలు విధిగా చెల్లించాలని కోరారు. టీజేఏ జర్నలిస్టులకు యూనియన్ గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు. టీజేఏ తరపున మహాత్మ గాంధీ హౌసింగ్ సొసైటీ సమావేశం జరుపుకోవడం శుభారంభం అన్నారు. జర్నలిస్ట్ లపై జరుగుతున్న దాడులపై రాష్ట్ర, జిల్లా కమిటీలు ఎప్పటికప్పుడు స్పందించాలని కోరారు. యూనియన్ నడపడానికి నిధుల సేకరణ అవసరం అని, దీనికోసం జర్నలిస్ట్ సమాచార్ మాసపత్రిక ప్రారంభిస్తున్నాం అని ఎన్ యు జె మాజీ చైర్మన్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు, టీజేఏ, జాప్ ఫౌండర్ అయిన ఉప్పల లక్ష్మణ్ అన్నారు. జర్నలిస్ట్ సమాచార మాస పత్రిక కు ప్రకటనల సేకరణ బాధ్యత ప్రతి జిల్లా యూనిట్ తీసుకోవాలన్నారు. టీజేఏ యూనియన్ కి సంబంధించిన వార్తలు, స్టోరీలు ఈ పత్రికకు ఇవ్వ వచ్చున్నారు. హైదరాబాద్ బుద్ధ భవన్ లోని టీజేఏ రాష్ట్ర కార్యాలయాన్ని ఆధునికరించడం, రాష్ట్ర కార్యవర్గం తరచు కార్యాలయానికి రావాలని, ప్రతి నెల విధిగా సమావేశం నిర్వహించి, జర్నలిస్ట్ సమస్యలు, ఇతరత్రా జర్నలిస్ట్ సంబంధమైన చర్చలు జరిపి, తీసుకోవాల్సిన చర్యలపై నివేదికలు తయారు ప్రభుత్వానికి సమర్పించే నివేదికలు, వినతి పత్రాలు




అందిస్తుండాలన్నారు. సభ్యత్వ రుసుము ప్రతి టీజేఏ సభ్యులు విధిగా చెల్లించి, తమ బాధ్యతలు నిర్వహించాలన్నారు. మహాత్మగాంధీ జర్నలిస్ట్ సొసైటీ ద్వారా టీజేఏ సభ్యులైన జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు. అనంతరం టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు మాట్లాడుతూ..జర్నలిస్ట్ లకు కొత్త అక్రిడిటేషన్స్ వచ్చే వరకు పాత అక్రిడిటషన్ కార్డులు రినివల్ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెల 30తో అక్రిడిటేషన్ లు, జర్నలిస్ట్ బస్ పాస్ ల గడువు ముగుస్తుందన్నారు. ఈ సమావేశంలో కేంద్ర ఉర్దూ భాషసంఘం సభ్యులుగా ఎన్నికైన సత్తార్ ను టీజేఏ సత్కరించింది. ఈ సమావేశంలో ఎన్ యు జె(ఐ)కార్యవర్గ సభ్యులు డాక్టర్. షేక్ హసీనా, దన్నారపు రాజలింగం, టీజేఏ ప్రతినిధులు మోహన్ యాదవ్, ఖాసీం, ఖాలీల్ అహ్మద్, మొహమ్మద్ గౌరీ, సంపత్ కుమార్, కుమార స్వామి, ముఖిమోద్దీన్, ఆరిఫ్ ఖాన్, యాదిల్, యాదగిరితో పాటు 200మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తరంగాలు ప్రతినిధి/భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ఉజ్వల హై స్కూల్ లో చదివిన 1998-99 బ్యాచ్ కి చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఘట్కేసర్ మండలం అన్నోజిగూడ తులిప్స్ గ్రాండ్ హోటల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగానిర్వహించారువిద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఆత్మీయంగా పలుకరించుకుని విందు,వినోదాలతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తవటం శ్రీనివాస్,బద్దం రవిశంకర్ ,ప్రభాకర్ ,పరమేష్ ,గణేష్,బుగ్గ ఉపేందర్,పాండు, నరెందర్ రెడ్డి, గణేష్ ,సంతోష్ రెడ్డి, బాస్కర్ రెడ్డి,రాజు ,ప్రవీణ్, కరుణాకర్,పాండు ,సుబాష్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేని కోరిన గ్రామ శాఖ అధ్యక్షుడు





తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో గల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ఆదివారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంధమల్ల గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం అర్హనీయమని అట్టి పథకానికి మహిళలు సద్వినియోగం చేసుకోవడానికి బస్సులు రావడంలేదని తెలిపారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలను ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలకుంట్ల బిక్షపతి పాల్గొన్నారు.

## బ్రిడ్జి మరమ్మత్తులు పూర్తి చేస్తాం ఎమ్మెల్యే కుంభం



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని భువనగిరి%-చిట్యాల ప్రధానరహదారిపై,ఉన్నటువంటి మూసి బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలకు త్వరితగతిన మరమ్మత్తు పనులను పూర్తి చేస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.ఆర్ అండ్ బి అధికారులతో ఆయన బ్రిడ్జిపై ఉన్న సమస్యలను పరిశీలించి సమస్యలు పరిష్కారమయ్యేలా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గత ప్రభుత్వంలో బ్రిడ్జిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ లేకపోవడంతోనే సమస్య,నెలకొందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు,జెడ్పిటిసి వాకిడి పద్మా అనంతరెడ్డి, మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,ఈతాప రాములు,బత్తిని సహదేవ్,ఎలిమినేటి సత్యనారాయణ,బోళ్ల శ్రీనివాస్,ఎమ్మె లింగస్వామి,చిలుగురిసత్తిరెడ్డి,పులిపలుపుల రాములు,ఆర్ అండ్ బి అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కూరెళ్ళ పరమేష్ తల్లి దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ లో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు కూరెళ్ళ పరమేష్ మాతృమూర్తి కూరెళ్ళ పాపమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తుంగతుర్తి తాజా మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్.

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించిన అఖిలభారత యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు



తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా భారీ మెజారిటీతో విజయం సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆదివారం నాడు ఢిల్లీలోని యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.గతంలో 2007 నుండి 2009 వరకు అఖిలభారత యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా ,ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డి. 18వ లోక్ సభకి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో ఎంపీగా గెలుపొందిన శుభ సందర్భంగా వారిని ఢిల్లీలోని అఖిలభారత యువజన కాంగ్రెస్ జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆఫీస్ బేరర్లు అందరూ ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# కాంగ్రెస్ ప్రభుత్వనికి ఉద్యమకారుల హామీలు గుర్తు ఉన్నాయా లెవా. ?

**– తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు**



**తరంగాలు /ఖమ్మం టౌన్ /**
ఖమ్మం మయూరి సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కారులకి ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం , నిజమైన తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించ టానికీ ఒక కమిటీ ఏర్పాటు చేయాలి , అమర వీరుల కుటుంబాలన్నింటిని ఆదుకోవాలి , తెలంగాణ ఉద్యమ కారుల అందరికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి , పెన్షన్ , ఉచిత ఆరోగ్య కార్డు , బస్ పాస్ లు ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి , నిజమైన ప్రతి ఉద్యమ కారుడికి వర్తింప చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో బచ్చుల పద్మ చారి , పెళ్లూరి విజయ్ కుమార్ , నేలవెల్లి వెంకటేశ్వరావు , భూక్యా రాంబాబు నాయక్ , అర్వపల్లి విద్యాసాగర్ , %బూఎ% అబ్బాస్ అలీ , బాలిన భాస్కర్ రెడ్డి , భూక్యా శ్రీనివాస్ నాయక్ , పగడాల నరేందర్ , లింగనబోయిన సతీష్ , బట్టు రాజేంద్ర నాయక్ , కోడి రెక్క ఉమాశంకర్ , బొబ్బిలి భరత్ చంద్ర , సర్దార్ , గుంతేటి వీరభద్రం , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , రెడ్డి బోయిన వరలక్ష్మి , ఉదయ్ భాస్కర్ , జోకు పర్తి రాజా , అనంత లక్ష్మి , ఏక లక్ష్మి , కృష్ణ వేణి , పద్మ స్వరూప , ధన లక్ష్మి , ఉల్లంగి పద్మ తదితరులు పాల్గొన్నారు .

# గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన

**–జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
ఈ రోజు ఉదయం 10 గంటల నుండి ప్రారంభమైన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నేపథ్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు అబ్దుల్ కలాం కళాశాల నందు ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.అక్కడ విధులలో ఉన్న అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.కొత్తగూడెం,పాల్వంచలోని 21 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# మోడీకి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అద్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో ఆదివారం భారత దేశ ప్రధానిగా ఎన్డీఏ అభ్యర్థి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా బాధ్యతలు,చేపడుతున్న సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా దగ్గర బాణసంచా కాల్చి, విజయోత్సవ సంబరాలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లామండల నాయకులు కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో తలసీమియా బాధితులకు పునర్జన్మ...





**-రక్త దాతలు తలసేమియా పిల్లల కోసం ముందుకు రావాలి**
**- ఈ.వి. శ్రీనివాస్ రావు.....**
**-మొహమ్మద్ ముస్తాక్ నెహల్ జన్మదిన సందర్భంగా రక్తదానం...**

**తరంగాలు ప్రతినిధి/సుబేదారి**
కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మొహమ్మద్ ముస్తాక్ నెహల్ జన్మదినం సందర్భంగా ఆదివారం రోజున ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు ,పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు ,రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు బిల్లా రమణారెడ్డి హాజరై ప్రారంభించి, రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఈ.వి. శ్రీనివాస్ రావు , బట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రక్తదానంతో తలసీమియా బాధితులకు పునర్జన్మ ఇవ్వొచ్చన్నారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అబినందించారు. రక్త దాతలు తలసేమియా పిల్లల కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ రక్తదాన శిబిరంలో పీసీసీ సభ్యులు



బత్తిని శ్రీనివాస్ రావు రక్తదానం చేశారు ఈ రక్తదాన శిబిరంలో పి.సి.సి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ జిల్లా సభ్యులు బిల్లా రమణారెడ్డి, స్నేహితులు, రక్తదాతలు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకి అండగా ఏ జే ఆర్ ఫౌండేషన్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన, గంగాధరి ఇస్తారి,గంగదారి నరసమ్మ,దుబ్బ పాపమ్మ,బండారి సాయమ్మలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారికి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పున: ప్రారంభం...

**-అన్ని శాఖల జిల్లా అధికారులు హజరుకావాలి ...**
**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా..**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి**
ఎలక్షన్ దృష్ట్యా రద్దు అయినా ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లాలో పున ప్రారంభించనునట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, సమస్యలపై ఫిర్యాదులు అందచేయు ప్రజలు ఉదయం 9.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందచేయాలని కలెక్టర్ సూచించారు.

# గ్రూప్ 1 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సిపి



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్1 పరీక్ష ఆదివారం ఉదయం ప్రారంభమైంది. ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ గ్రూప్ 1 పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన కనీస వసతులపై సిపి ఆరా తీశారు.

# గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలు ప్రశాంతం



**మహబూబాబాద్ /తరంగాలు:**
జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష
టీజీపీఎస్సీ నిబంధననుసరించి పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.జిల్లాలో 12 సెంటర్లలలో నిర్వహించిన గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ ప్రశాంతంగా జరిగిందని, బయో మెట్రిక్ అటెండెన్స్ కూడా ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా హాజరైన ప్రతి అభ్యర్థి అటెండెన్స్ బయిమెట్రిక్ ద్వారా తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. గ్రూప్1 ప్రిలిమ్స్ నిర్వహణలో మొత్తం అభ్యర్థులు 4412 గాను 3377 మంది అభ్యర్థులు హాజరయ్యారని కలెక్టర్ పేర్కొన్నారు.టీజీపీఎస్ నిబంధన మేరకు గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందన్నారు.

# ఫాతిమా హై స్కూల్ వద్ద బందోబస్త్



**మహబూబాబాద్ /తరంగాలు**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 పరీక్షకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేశారు . మహబూబాబాద్ జిల్లాలో 4,412 మంది అభ్యర్థుల పరీక్ష రాయనున్నారు. పరీక్ష సెంటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రతి సెంటర్లో సీసీ కెమెరాల నిఘాలో పర్యవేక్షణలో ఉంటుందన్నారు. పట్టణంలోని ఫాతిమ హై స్కూల్ సెంటర్ వద్ద టౌన్ సీఐ దేవేందర్, కేసముద్రం ఎస్సై వంశీలు బందోబస్తు ఏర్పాటు చేశారు .

# బాధితుడికి ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ...



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**
మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిక్కొండ లింగాలు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నా విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు స్వయంగా బాధితుడు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడొద్దు అండగా ఉంటానని లింగాలుకు ధర్యం చెప్పి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజి రెడ్డి, టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మాణి శేఖర్ రావు, డిసిసి వైస్ ప్రెసిడెంట్ గుజ్జ రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు పొశాల వెంకన్న గౌడ్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య,బీసీ సెల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సధయ్య, మైనార్టీ మండల పార్టీ అధ్యక్షుడు అక్బర్,ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్, కట్ర్యాల దేవస్థాన చైర్మన్ కట్ట వెంకటయ్య,కొంటెస్టెడ్ జడ్పిటిసి పోలేపెల్లి బుచ్చి రెడ్డి,జిల్లా నాయకులు నాంపల్లి రవీందర్ శ్రీపాధి సతీష్,మండల పార్టీ మహిళ నాయకురాలు తీగల సునీత గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,యువ నాయకులు ఎలికట్టే చిన్న రాజు, తాటికాయల కుమారస్వామి, శ్రీపాదీ కృష్ణ, పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# రాజీమార్గమే రాజమర్గం :జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**-జాతీయ మెగా లోక్ అదాలత్ లో 3112 కేసుల పరిష్కారం**



**జగిత్యాల ప్రతినిధి, తరంగాలు**
రాజీ పడదగిన కేసుల్లో ఉన్నవారు రాజీమార్గం ద్వారానే పరిష్కరించుకోవడమే మంచిదని రాజీమార్గమే రాజమర్గం అని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.కక్షిదారులకు రాజీ ద్వారా సమయం వృధా కాదని కక్షలు, కార్పణ్యాలు తగ్గుతాయని తద్వారా స్నేహభావం పెంపొందుతుందని ఎస్పీ చెప్పారు. కోర్టులో కేసులు వేసి ఇబ్బందులకు గురయ్యే వారికి సత్వర న్యాయం అందించేందుకు లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రాజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి శనివారం రోజున కోర్టులో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో ఉన్న రాజీ పడదగిన కేసుల పరిష్కారానికి డీఎస్పీలు, సి.ఐలు ఎస్.ఐలు, సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి లోక్ అదాలత్ లో జిల్లా పరిధిలో 3112 కేసులు పరిష్కరించడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు.అయితే డ్రంక్ అండ్ డ్రైవ్ కి సంబంధించి 1894 కేసులో ఉన్నవారికి కోర్టు వారు మొదటి తప్పుగా బావించి జరిమానాలు విధించడం జరిగిందని మద్యం సేవించి వాహనం నడిపి మరోసారి పట్టుబడినట్లైతే వారికి జైలు శిక్ష విధించడం జరుగుతుంది, 538 ఈ- పెట్టి కేసులు,680 ఐపిసి కేసులు జిల్లావ్యాప్తంగా వివిధ సెక్షన్ల కింద నమోదు అయిన మొత్తం కేసులు 3112 కేసులు పరిష్కరించడం జరిగిందని అన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకగా అభినదించారు.

## బాధిత కుటుంబానికి చల్మెడ పరామర్శ





**కోనరావుపేట- తరంగాలు**
కోనరావుపేట మండలం కేంద్రానికి చెందిన కొలకాని నవీన్(19) యువకుడు ఇటీవల తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు నవీన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు అరె మహేందర్, శివతేజరావు, యాస రాజం, ముదారి శ్రీనివాస్, కొలకాని నాగరాజు, పాక సత్తయ్య, చెక్కపెల్లి చంద్రయ్య, రాజం, వెంకటేష్, రంజిత్, నజీర్, వినయ్, అనిల్, బాబు తదితరులు ఉన్నారు.

## గ్రూప్ 1 పరీక్ష కేంద్రాల భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



**జగిత్యాల ప్రతినిధి, తరంగాలు**
జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతగా ఎలాంటి సంఘటనలు జరగకుండ భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి పరీక్ష వ్రాసేందుకు వచ్చిన అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సరయిన సమయంలో చేరుకోనేందుకుగాను జిల్లా పోలీసుల అధ్వర్యంలో అన్ని ఏర్పట్లను ఏర్పాటుచేయడంతో పాటు పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరీక్షను ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ వినోద్ కుమార్ , డిఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ ఉన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పైరవీలకు తావులేదు

**-అర్హులైన వారికే పెన్షన్**
**-అక్రమ పద్ధతిలో పొందిన వాటిని రద్దు చేస్తాం**



**తరంగాలుఖమ్మం జిల్లా బ్యూరోలిఖమ్మం జిల్లా**
తిరుమలాయపాలెం : ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి పైరవీలకు తావులేదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అక్రమ పద్ధతిలో పెన్షన్ పొందిన వాటిని రద్దు చేస్తామని అన్నారు. అర్హులైన వారికే పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తిరుమలాయపాలెం మండల పర్యటనలో భాగంగా తిరుమలయపాలెం, రమణ తండా, బీసరాజుపల్లి, వెదుళ్ళచెర్వు, పిండిప్రోలు, తెట్టలపాడు, కేశవాపురం, తిప్పారెడ్డి గూడెం, అజ్మీరా తండా, జల్లెపల్లి, జోగులపాడు, హైదర్ సాయిపేట, పడమటి తండా, పాతర్లపాడు, గోల్ తండా, చంద్రు తండా, ఇస్లావత్ తండా, మహ్మదాపురం, కుక్కల తండా, మేకల తండా, దమ్మాయిగూడెం తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల కష్టఫలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇళ్ళ స్థలం,ఇళ్ళు ఇచ్చే బాధ్యత తనదన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అనర్హులు పైరవీలు చేసి పెన్షన్ తీసుకుంటే విచారణ చేపట్టి వాటన్నింటినీ ఆపేస్తామని తెలిపారు. అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు రెవెన్యూ అధికారులు గ్రామాల్లో సభలు పెట్టి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కానీ భూమి సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. ఇళ్ళ పై నుంచి వెళ్లిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను కూడా రెండు నెలల్లో మార్పిస్తామని చెప్పారు. వర్షాకాలం సాగుకు చివరి భూముల వరకు నీళ్లు వచ్చే విధంగా అధికారులు చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంత్రితో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు సేవలు చిరస్మరణీయం...

**-సహృదయ నిర్వాహకులు మహమ్మద్ యాకూభి చోటు...**




**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**
ఈనాడు సంస్థల అధిపతి చెరుకూరి రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు, పత్రికా,మీడియా రంగానికి తీరని లోటు అని, ఆయన సేవలు చిరస్మరనీయమని సహృదయ నిర్వాహకులు మహమ్మద్ యాకూభి చోటు అన్నారు. ఆదివారం హనుమకొండలోని సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో మీడియా మొగల్ రామోజీరావు చిత్రపటానికి వృద్ధులతో కలిసి వృద్ధాశ్రమ నిర్వాహకులు మహమ్మద్ యాకూబి చోటు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాకూబి చోటు మాట్లాడుతూ...ఈనాడు పత్రిక, చానల్స్ ద్వారా కోట్లమందిలో చైతన్యాన్ని నింపి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు.రామోజీరావు మరణం అందరినీ కలిచివేసిందన్నారు.

## గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతం

**-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలో గ్రూప్ -1 పరీక్ష నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఆర్జెసి కళాశాల, క్రియేటివ్ హైస్కూల్, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్, సెయింట్ జోసఫ్ హై స్కూల్, కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్, హార్వేస్ట్ హై స్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కళాశాలలను కలెక్టర్ సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షా సెంటర్ లో హాజరైన అభ్యర్థుల బయో మెట్రిక్ హాజరు వివరాలను అడిగి తెలుసుకొని, అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షా రాసే విధంగా, సమయం తెలిసే విధంగా ప్రతి అరగంట సమయానికి బెల్, చివరి 30 నిమిషాలు ఉన్నప్పుడు అలారం బెల్ మోగే విధంగా చూడాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్ -1 పరీక్షకు మొత్తం 18,403 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 13,855 మంది విద్యార్థులు హాజరు కాగా, 75.28 శాతం హాజరు నమోదు అయినట్లు, మిగిలిన 4,548 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. పరీక్ష ముగిసిన పరీక్ష అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యవేక్షణలో హైదరాబాదు నుండి వచ్చిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జెఎన్టి ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ దుర్గా రావు, ప్రవీణ్ కుమార్, విజయ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు, ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి. రాజ్ కుమార్ అధికారులకు సంబంధిత పరీక్షా మెటీరియల్ ను అందించారు.

## తీన్మార్ మల్లన్న గెలుపు కోసం శ్రమించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, పట్టబద్రులకు కృతజ్ఞతలు

**- కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షులు.ఎండి.మహబూబ్ ఖాన్**



**నర్సింహులపేట /తరంగాలు**
నల్గొండ- ఖమ్మం -వరంగల్ కాంగ్రెస్ పార్టీ ,మిత్ర పార్టీలు బలపర్చిన పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం శ్రమించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,పట్టభద్రులకు ఎండీ. మహబూబ్ ఖాన్ పత్రిక ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాలు తెలిపారు. అడ్డంకులు ఎన్ని వచ్చినా వాటిని ఎదురుకొని తీన్మార్ మల్లన్న గెలుపు పొందారని తీన్మార్ మల్లన్న గెలుపు కోసం నిరంతరంగా శ్రమించిన రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు ఉచితంగా ఆల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ



**తరంగాలు /సంగెం**
సంగెం మండల కేంద్రంలో మార్గం స్వచ్ఛంద సేవ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వేసవి వ్యక్తిత్వ వికాస శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. దాత.బిట్ల.శ్రీయాన్స్ ఆల్ ఇన్ వన్ పుస్తకాలు అందజేత , వచ్చే విద్యా సంవత్సరం (2024-25) తల్లి, తండ్రి లేని పిల్లలు, అనాధలు, నిరుపేద, పేద, పదవ తరగతి విద్యార్థులకు విద్యార్థులకు ఉచితంగా ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పుస్తకాలు జూన్ 09 ఆదివారం 2024 రోజున చేయడం జరిగినది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై వ్యాపారవేత్త బిట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మార్గం ఆధ్వర్యంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.మన సంపాదనలో కొంత పేదలకు సహాయం చేస్తే ఆనందం, సంతోషం వస్తుంది. ఇంట్లో శుభకార్యాలకు, మీ పుట్టినరోజు ప్రతి ఒక్క విద్యార్థి ఒక మొక్కను నాటి, పోషించాలని కోరారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై కెనరా బ్యాంక్ ఆఫీసర్ దిడ్డి కోటేశ్వర్ మాట్లాడుతూ నిరుపేద, పేద, తల్లిదండ్రులేని విద్యార్థులకు దాతల ద్వారా సహాయం అందించడం మార్గం కు అభినందనీయం అన్నారు. విద్యార్థులు దాతలు, ప్రభుత్వము,మార్గం స్వచ్ఛంద సేవా సొసైటీ అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకొని ఉన్నతంగా చదివి,ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు సైకాలజిస్ట్ బొజ్జ సురేశ్, సింగారపు బాబు, దాత.బిట్ల.శ్రీయాన్స్,బిట్ల అవనిష్ కుమార్ వందన,బిట్ల శ్రీనివాస్ భాగ్యలక్ష్మి,కెనరా బ్యాంక్ ఆఫీసర్ దిడ్డి కోటేశ్వర్ శోభారాణి,బిట్ల శ్రావణ్ దివ్యశ్రీ కేతన్,సాయి,రెవన్ష్,దర్శన్,సిద్దు,వెంకటేశ్,పాంద్రాల కరుణ శ్రీ ,పాంద్రాల.కిషన్ కుమార్,విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# ఎస్జిటి లకు పదోన్నతులలో తీవ్ర నష్టం

**–ఆకుల ప్రభాకర్ ఎస్జీటీ బాధిత ఉపాధ్యాయుడు**



**సంగారెడ్డి– తరంగాలు**
ఎస్జిటి లకు భారీ పదోన్నతులని అసత్య ప్రచారం చేస్తూ 10వేల పిఎస్ హెచ్ఎం పోస్టులను గాను కేవలం 2130 పిఎస్ హెచ్ఎం పోస్ట్ లు చూపడం. అదే మాదిరిగా 10,479 భాషా పండిత,పిఈటి పోస్టులను జీవో 11 మరియు 12 కు వ్యతిరేకంగా గత ప్రభుత్వం జారి చేసిన జీవో 2 మరియు 3 అలాగే 9 మరియు 10 ప్రకారం అర్హతగల ఎస్జిటీలను కాదని ఏకపక్షంగా భాషా పండిత పీఇటిలకు కట్టబెట్టాలని చూడటం. ఇక మిగిలిన ఎస్సే 5123 పోస్టులు ( గణితం , ఫిజికల్ సైన్స్, బయో సైన్స్ , సోషల్ , ఆంగ్లం) ఈ పోస్టులకు సంబంధిత సబ్జెక్టులలో బీఈడీ చేసిన ఎస్జీటీలు, భాషా పండితులు మరియు పిఈటిలు అర్హులు మరి ఈ రకంగా చూస్తే ఎవరికి పదోన్నతులలో ఎక్కువ మొత్తం లబ్ది చేకూరుతుంది. ఎస్జీటీలలో డీఎస్సీ 2000 వారికి కూడా పదోన్నతులు రావు అదే భాషా పండితులు, పీఈటీలు డీఎస్సీ 2017 వరకు స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందుతారు. ఇది ఎక్కడ న్యాయమో మల్టీ క్యాడర్ సంఘాలు సమాధానం చెప్పాలి. ఈ రకంగా చూస్తే రాబోయే రోజులలో ఎస్జీటీలు ఎస్జీటీలు గానే పదవి విరమణ పొందుతారు. ఇకనైనా ఎస్జీటీలు మేల్కొని ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం కాకపోతే మనని ఎవరు కాపాడలేరు అన్న నిజాన్ని ఇకనైనా తెలుసుకోవాలి. సంఘాలు కూడా అందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. ఇది గుర్తెరిగితేనే సంఘాలకు మనుగడ ఉంటుంది. ఇలా టీచర్ల మధ్య విభజన చేయడం చాలా దురదృష్టకరం.ప్రస్తుతం ఉన్న అన్ని సంఘాలలో అధిక సంఖ్యలో ఎస్జిటి ఉపాధ్యాయులే ఉన్నారు.. వారి మనుగడ మీరు కోల్పోయే అవకాశం ఉంది.కావున ఇప్పటికైనా అన్ని సంఘాలు దీని పై స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రవేట్ కళాశాల పాఠశాలల అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలి.....

**- ఎస్ ఎఫ్ ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోతు సూర్య ప్రకాష్**
**-ప్రభుత్వ అనుమతి/ గుర్తింపు లేని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి**




**తొర్రూరు– తరంగాలు**
నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ ప్రవేట్ కార్పొరేట్ పాఠశాల కళాశాలలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని అదేవిధంగా ఫీజులో నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఎండీ అమీర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గూగులోతు సూర్య ప్రకాష్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ తొర్రూరులో అనుమతులు లేకుండా కొన్ని బడా ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అడ్మిషన్లు చేయడమే కాకుండా రిజిస్ట్రేషన్ ఫీజులును సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు అదేవిధంగా ఫీజులు హద్దు లేకుండా మితిమీరి పెంచుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి జలగల్ లాగా పట్టిపీడిస్తున్నారని ,పేద విద్యార్థుల రక్తం తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల విద్యార్థులకు 25 శాతం ఉచితంగా విద్యను అందించాలని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల దోపిడిని అరికట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు జ్యోతి బాస్ ,గుండ్ల రాకేష్,ద్రావిడ్,చరణ్ ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ-తరంగాలు**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉచిత వైద్య శిబిరం అమర్ న్యూరో సెంటర్. వేముల చైతన్య సంఘమిత్ర సౌజన్యంతో ఏర్పాటు చేసినారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ. వలిగొండ మండల ప్రజలు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని. ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టరు అమరేశ్వరరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశార ఈ కార్యక్రమంలో వలిగొండ ఎంపీపీ నూతి రామేశ్ రాజు జడ్పీటీసీ వాకిటీ పద్మ అనంతరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య కుంభం వెంకట్ పాపిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పబ్బు ఉపేందర్ బోస్ బత్తిని లింగయ్య, మండల కోఆర్డినేటర్ గరిసె రవి బెలిదె నాగేశ్వర్ తుమ్మల యుగంధర్ రెడ్డి పల్సం సతీష్ గౌడ్ గంగపురం సతీష్ రమేష్. బత్తిని సహదేవ్ పబ్బు సురేందర్ గౌడ్ ఐటిపాముల రవీంద్ర ఈతపరాములు చెరుకు శివయ్య కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ సయ్యద్ బత్తిని చిన్ననగేష్ బొడిగె నరసింహ సాయిలు. డాక్టర్లు అమరేశ్వరరావు, పసల్ , వేముల చైతన్య, రవి, వేముల నరసింహా,, వేముల రాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి






**- కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**వికారాబాద్ -తరంగాలు**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కలెక్టర్ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 10వ తేదీ సోమవారం నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ప్రశాంతంగా గ్రూప్ 1 పరీక్ష

**–జిల్లావ్యాప్తంగా పరీక్ష రాసిన 31 25 మంది అభ్యర్థులు**




**మెదక్-తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమినరీ ఎగ్జామ్ కు మెదక్ జిల్లాలో 3912 మంది అభ్యర్థులు అప్లై చేసుకోగా 3125 మంది అభ్యర్థులు హాజరై పరీక్షను రాయడం జరిగింది 787 మంది అభ్యర్థులు గైర్హాజరు. మెదక్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 10 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లా కేంద్రంలో గల పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఒక నిమిషం లేట్ అయినా అనుమతించమని నిబంధనను తప్పకుండా పాటిస్తూ నర్సాపూర్ పరిధిలోని బి.వి.ఆర్.ఐ.టి కళాశాలకు 10 గంటల తరువాత రెండు నిమిషాలు లేటుగా వచ్చిన అభ్యర్థిని గేటు వద్దనే పోలీసులు నిలిపివేశారు. అన్ని పరీక్ష కేంద్రాలకు పోలీస్ శాఖ వారు భారీ బందోబస్తు ఏర్పాటుచేసి పరీక్ష పకడ్బందీగా నిర్వహించడం జరిగింది.

## కిడ్జీ ప్రీ స్కూల్ ను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి -తరంగాలు**
గచ్చిబౌలి డివిజన్, నలగండ్ల లో నూతనంగా ఏర్పాటు చేసిన కిడ్జీ ప్రీ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రవి,కావ్య దంపతుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ ఏర్పాటు చేసిన రవి, కావ్య అభినందనలు తెలియజేశారు, పిల్లలకు నాణ్యమైన విద్యను అందింస్తూ,విద్యతో పాటు సంస్కృతి ,సంప్రదాయాలను, ఇప్పటి నుండే నేర్పించాలని కోరారు, పలు శాఖలను ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గొల్ల నిరంజన్ యాదవ్ , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చల్లా వేణుగోపాల్ యాదవ్ , నల్లగండ్లగూడ కాలనీ ప్రెసిడెంట్ జలంధర్ , కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్కూల్ యాజమాన్యం సిబ్బంది, అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా బీ.ఆర్.ఎస్ నేత.. డాక్టర్ పీ.ఎస్.ఆర్ జన్మదిన వేడుక





**తొర్రూరు-తరంగాలు**
బీఆర్ఎస్ నేత పీఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో లేకున్నా అనుక్షణం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు సహకరిస్తూ ఉంటానని అన్నారు. తొర్రూరు మండలంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులను కార్యకర్తలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలతో కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. పార్టీ అధికారంలో లేదని ఎవరు భయపడవద్దని మనం ప్రతిపక్షంలో ఉన్నామని ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ పుట్టినరోజు వేడుకలలో బీఆర్ఎస్ నాయకులు చామకూరి ఐలయ్య, ధరావత్ జై సింగ్ నాయక్, కుర్ర శ్రీనివాస్, శీలం లింగన్న, మహమ్మద్ చాంద్ పాషా, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సోలోగా సూర్య కంగువ విడుదల.. టైం ఫిక్సయినట్టేనా?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం కంగువ పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో సూర్య 42 ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు నెట్టింట సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. కాగా ఈ సినిమా ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే దానిపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉండగా.. తాజాగా ఇంట్రెస్టింగ్ వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది ఈ చిత్రం సోలోగా దీపావళి కానుకగా థియేటర్లలో సందడి చేయబోతుందంటూ ఓ వార్త ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం అక్టోబర్ 31న కంగువ రిలీజ్‌కు ప్లాన్ నడుస్తోంది. ఇక ఇదే రోజు అజిత్ కుమార్ నటిస్తోన్న కూడా విడుదలకు రెడీ అవుతున్నట్టు మరో వార్త మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. మరి ముందుగా వచ్చినట్టుగానే సూర్య సింగిల్‌గా వస్తాడా..? లేదంటే అజిత్ కుమార్ సినిమా కూడా అదే టైంలో వస్తుందా..? అనేది తెలియాల్సి ఉంది సూర్య, బాబీడియోల్ పోటీ పడి మరీ తమలోని కొత్త యాంగిల్‌ను ప్రేక్షకులకు చూపించబోతున్నారని ఇప్పటికే లాంఛ్ చేసిన లో గూస్ బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ చిత్రంలో బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో భయపెట్టించడం ఖాయమని టీజర్ చెబుతోంది. ఇప్పటికే కంగువ పోస్టర్‌లో సూర్య ఓ వైపు వారియర్‌గా కత్తి పట్టుకుని.. మరోవైపు స్టైలిష్ లుక్‌లో మ్యాజిక్ చేస్తున్నాడు సూర్య. కంగువలో దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న కంగువ 3డీ ఫార్మాట్‌లో కూడా విడుదల కానుంది. సూర్య కెరీర్‌లో అదిరిపోయే ఆల్బమ్స్ అందించిన రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.



# ఎన్టీఆర్ 'వార్ 2' లో అలియా భట్

టాలీవుడ్ స్టార్ హీరో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాల కోసం ఫ్యాన్స్ ఆతృతగా వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఆర్ ఆర్ ఆర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తారక్ ఆ తరువాత 2023లో అసలే కనిపించలేదు. ఇక ఈ ఏడాది దేవరతో ఎన్టీఆర్ సందడి చేయనుండగా.. ఫ్యాన్స్ ఇప్పటినుంచే సంబరాలు మొదలుపెట్టారు. అయితే ఎన్టీఆర్ దేవర సినిమా తర్వాత వార్ 2 సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నాడు తారక బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ ప్రధాన పాత్రలో వస్తున్న ఈ చిత్రంలో తారక్ నెగటివ్ రోల్‌లో కనిపిస్తారని సమాచారం. అయాన్ ముఖర్జీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా షూటింగ్ ముంబైలో జరుగుతుండగా.. రీసెంట్ గా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ కథానాయికగా నటించబోతున్నట్లు తెలుస్తుంది. జూలై చివరి వారంలో అలియా భట్ ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించనుంది అని లేటెస్ట్ టాక్. బ్రహ్మాస్త్ర ఫేమ్ అయాన్ ముఖర్జీ ఈ సినిమా దర్శకత్వం వహిస్తుండడంతో అలియా ఈ మూవీ ఒప్పుకున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ భారీ మల్టీస్టారర్ 2025 ఆగస్టు 14న విడుదల కానుంది.



# నన్ను ఆ స్టార్ హీరో వాడుకొని వదిలేశాడు..

శిల్పా శెట్టి.. బాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకున్న హీరోయిన్. అగ్ర హీరోల సరసన సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ 49 ఏళ్లు. అయినా ఇప్పటికీ ఏమాత్రం తరగని అందం.. ఆశ్చర్యపోయే ఫిట్నెస్ లుక్?తో కనిపిస్తూ నెట్టింట సెన్సెషన్ అవుతుంది. పెళ్లి తర్వాత సినిమాలకు దూరంగా ఉన్న శిల్పా శెట్టి.. ప్రస్తుతం బుల్లితెరపై పలు రియాల్టీ షోలలో జడ్జీగా వ్యవహరిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం జిమ్ వర్కవుట్ వీడియోస్, లెటేస్ట్ క్రేజీ ఫోటోస్ షేర్ చేస్తుంటుంది. జూన్ 8న శిల్పా శెట్టి పుట్టినరోజు. ఈ సందర్భంగా ఈ బాలీవుడ్ బ్యూటీకి సినీ ప్రముఖులు, అభిమానుల బర్త్ డే విషెస్ తెలిపారు. ఈ క్రమంలోనే శిల్పా శెట్టికి సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతుంది. గతంలో శిల్పా శెట్టి చేసిన షాకింగ్స్ కామెంట్స్ ఇప్పుడు మరోసారి తెరపైకి వచ్చాయి. అగ్ర కథానాయికగా మంచి ఫాంలో ఉన్న సమయంలోనే స్టార్ హీరో అక్షయ్ కుమార్?తో శిల్పా శెట్టి ప్రేమలో ఉందనే ప్రచారం జోరుగా నడిచింది. వీరిద్దరు కలిసి మై ఖిలాడి తూ అనారి చిత్రంలో నటించారు. 1994లో విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని అందుకుంది. ఆ మూవీ సమయంలో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. కొన్నాళ్లపాటు రిలేషన్ షిప్?లో ఉన్న వీరిద్దరు 2000లో మానస్పర్థలతో విడిపోయారు. ఆ మరుసటి ఏడాది 2001లో అక్షయ్ కుమార్ నటి ట్వింకిల్ ఖన్నాను వివాహం చేసుకున్నాడు. గతంలో బిగ్ బ్రదర్ షోలో పాల్గొన్న శిల్పా శెట్టి పర్సనల్ లైఫ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అలాగే అక్షయ్ కుమార్ తో తన ప్రేమ గురించి చెప్పుకొచ్చింది. అక్షయ్ కుమార్ తనను లవ్ చేస్తున్నానని చెబుతూనే ట్వింకిల్ ఖాన్నాతో కూడా ప్రేమాయణం నడిపించాడని.. ఆ తర్వాత తనను వాడుకుని వదిలేశాడని తెలిపింది. మరో నటి కోసం తనను వదిలేశాడని..ప్రేమ పేరుతో తనను మోసం చేశాడని సంచలన ఆరోపణలు చేసింది. అప్పట్లో శిల్పా శెట్టి చేసిన కామెంట్స్ నెట్టింట వైరలయ్యాయి. ప్రముఖ వ్యాపారవేత్త రాజ్ కుంద్రాను శిల్పా శెట్టి వివాహం చేసుకుంది. వీరికి ఒక బాబు, పాప ఉన్నారు.




# లారెన్స్ 'కాంచన 4'లో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్.?

కోలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కాంచన 4. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీలో ముని, కాంచన 2, కాంచన 3 చిత్రాలు వచ్చి మంచి విజయాలను అందుకున్నాయి. ఇప్పుడు తాజాగా ఈ ఫ్రాంచైజీ నుంచి కాంచన 4ను అనౌన్స్ చేశారు రాఘవ లారెన్స్. ఈ సందర్భంగా పోస్టర్‌ను కూడా విడుదల చేశాడు. ఇక రాఘవ లారెన్స్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా షూటింగ్ సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీలో కథానాయికగా సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించబోతున్నట్లు సమాచారం. కాగా దీనిప అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 2025 సమ్మర్‌లో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు.

# ఆ రోజులు గుర్తొచ్చాయి..

రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ సరసన 'లైగర్'తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది యంగ్ బ్యూటీ అనన్యా పాండే. ప్రస్తుతం బాలీవుడ్‌లో బాగానే రాణిస్తున్నది. తాజాగా తన టీనేజ్ రోజుల్ని గుర్తుచేసుకున్నది అనన్య. హఠాత్తుగా ఆమెకు టీనేజ్ జ్ఞాపకాలు గుర్తుకురావడానికీ ఓ కారణం ఉంది. అదే.. 'ఇన్‌సైడ్ అవుట్ 2' అనే అమెరికన్ యానిమేటెడ్ చిత్రం. కెల్సీమన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా కోసం అమీ ఫ్లోహార్, ఫిలిస్ స్మిత్, లూయిస్ బ్లాక్, టోనీ హేల్ వంటి హాలీవుడ్ నటీనటులు వాయిస్ ఓవర్ ఇచ్చారు. హిందీ వెర్షన్‌లో 'రిలే అండర్సన్' అనే ఓ 13 ఏళ్ల అమ్మాయి పాత్రకు అనన్యా పాండే డబ్బింగ్ చెప్పింది. ఈ సందర్భంగానే.. తన టీనేజ్ ముచ్చట్లను పంచుకున్నది అనన్య. 'పిక్సర్ అండ్ డిస్నీ స్టూడియోల యానిమేషన్ చిత్రాలకు నేను వీరాభిమానిని. ఈ సంస్థల నుంచి వస్తున్న 'ఇన్‌సైడ్ అవుట్ 2'కి పనిచేయడం నిజంగా హ్యాపీగా ఉంది. రిలే పాత్రకు వాయిస్ ఓవర్ చెబుతున్నప్పుడు.. నాకు నా టీనేజ్ గుర్తొచ్చింది' అంటూ చెప్పుకొచ్చింది లైగర్ బ్యూటీ.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com